## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# ధరణితోనే దర్జా..

- పారదర్శక వ్యవస్థను రూపుమాపే కుట్ర
- అన్నదాతలను ఆగం చేసేందుకు 'హస్తం' యత్నం
- ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెసోళ్ల జిమ్మిక్కులు
- కాంగ్రెస్ వస్తే మా భూములకు గ్యారంటీ లేదంటున్న రైతులు

ధరణి




### ధరణిపోతే భూములకు గ్యారంటీ ఉండదు



ధరణి పోర్టల్ ఉంటేనే రైతు భూమికి పక్కా భరోసా ఉంటుంది. ధరణిని తొలగిస్తే మా భూములకు గ్యారంటీ ఉండదు. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే సంబంధిత పత్రాలను వీఆర్వోలకు అందజేసి వారు రికార్డుల్లోకి ఎక్కించే వరకు తిరగాల్సిన పరిస్థితి ఉంటుండె. ఇప్పుడు ఆ తిప్పలు లేవు. అప్పుడు ఎంతో కొంత ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. క్షణాల్లో తమ పేరు మీద భూమి రికార్డుల్లో నమోదవుతుంది.

– హన్మాండ్లు, మద్నూర్

### కాంగ్రెస్ వస్తే అవినీతి పెరుగుతుంది..



కాంగ్రెస్ హయాంలో మా దగ్గర పాసు పుస్తకం ఉన్నప్పటికీ రాత్రికి రాత్రే పట్వారీల నిర్వాకంతో మన భూమి ఇతరుల పేరు మీదకు మారిన సందర్భాలు అనేకం. ఇప్పటికీ అలాంటి కేసులు అక్కడక్కడా ఉన్నాయి. ధరణి వచ్చిన తర్వాత ఇంట్లోని బీరువాలో డబ్బులు ఏ విధంగా భద్రంగా ఉంటాయో.. అలాగే పాసు పుస్తకంలో భూమి భద్రంగా ఉంటుంది. మనకు తెల్వకుండా ఇతరుల పేరు మీదికి మారే ప్రసక్తే లేదు. ఇంత మంచి ధరణిని కాంగ్రెసోళ్లు తీసే స్తామని చెప్పడం పద్ధతి కాదు.

– నాగనాథ్, రైతు, మద్నూర్

### పట్టాదారులకు ఇబ్బందులే..



తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి చాలా మంచి వ్యవస్థ. రికార్డులు చాలా భద్రంగా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ భూములను ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా చూసుకునే అవ కాశం ఉన్నది. గతంలో రికార్డులు చాలా తారుమారు అయ్యేవి. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేసుకోగానే తమ పేరున రికా ర్డులో నమోదవుతుంది. దీంతో ఎవరి దగ్గరికీ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. కాంగ్రెసోళ్లను నమ్మితే ధర ణిని రద్దు చేసి పాత రెవెన్యూ రికార్డులను ఏర్పాటు చేస్తే పట్టాదారు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే కాంగ్రెస్‌ను నమ్మొద్దు. మన సంక్షేమాన్ని తలచే బీఆర్ఎస్‌కే మద్దతు తెలుపుదాం.

– శ్యామ్, రైతు, మద్నూర్

### పైరవీకారుల చుట్టూ చక్కర్లు కొట్టాలె..



ధరణి పోర్టల్‌ను తీసివేస్తే భూముల రిజిస్ట్రేషన్ కోసం పైరవీకా రుల చుట్టూ చక్కర్లు కొట్టాలె. పటేల్, పట్వారీలకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. కాంగ్రెసోళ్లకు రైతు లంటే ఎందుకంత పగనో అర్థం కావడం లేదు. సీఎం కేసీ ఆర్ పాలనలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో పనులన్నీ సజావుగానే జరుగుతున్నాయి. ఇంత మంచి వ్యవస్థను తీసివేసి దళారీ రాజ్యం చేద్దామని కాంగ్రెసోళ్లు అనుకుంటు న్నారేమో. అయినా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు. వాళ్లు చెప్పే మాటలు వింటే బాయిల పడుడే. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో సుల భంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఎలాంటి ఇబ్బంది లేదు. మళ్లీ కేసీఆరే రావాలి. ధరణి పోర్టల్ ఉండాలి.

– మారుతి గైక్వాడ్, టాక్లీ పెద్ద

### పట్వారీ ఇంటికి ఎంత తిరిగినా నా పని కాలేదు...



పది గుంటల పొలం కొన్నంక అది రిజిస్ట్రేషన్ చేసుకొని దాన్ని పహణీలో ఎక్కించుకోవడానికి పట్వారీ ఇంటి చుట్టూ ఎంత తిరిగినా పనికాలేదు. రేపు రా...మళ్లారా అంటూ ఆరు నెలలు తిప్పిండు. అప్పటి ఎమ్మెల్యే సారు దగ్గరికి పోయి చెబితే ఆయన ఫోన్ చేసి ఏంది సంగతి అని అంటే.. నా పని ఆరు నెలలకు చేసిండు. ఇప్పుడు ధరణిలో అలాంటిది ఏమీ లేదు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే రికార్డులకు ఎక్కుతది. యాడ ఉన్నా మీ సేవ కేంద్రాలకు వెళ్లి చూసుకుంటే మన పేరు కనిపిస్తది.

– ఇమ్రాన్, యువ నాయకుడు, ఎల్లారెడ్డి.

### గంటలోపే రికార్డులో నా పేరు వచ్చింది...



నేను పొలం కొందామని మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్నా. అందులో ఇచ్చిన డేట్ ప్రకారం ఆ రోజు తహసీల్దార్ దగ్గరికి వెళ్లిన. అక్కడ రెండు కాపీల జిరాక్స్‌లు తీసుకురమ్మన్నారు. అదే ఖర్చుతో నాకు రిజిస్ట్రేషన్ అయ్యింది. వెంటనే రెవెన్యూ రికార్డుల్లోకే పేరు మారింది. చూస్తుం డగానే రెవెన్యూ రికార్డుల్లోకి పాత పేరుపోయి కొత్త పేరు వచ్చింది. పాత రోజుల్లో పొలాలు కొన్నంక నెలలు తిరిగితే కాని పని.. ఇప్పుడు గంటలోనే అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం చేసిన ఈ పని చాలా బాగున్నది. ఇంత మంచి వ్యవస్థను తీసేయొద్దు. ధరణి ఉండాలంటే.. కేసీఆర్ ఉండాలి. అందుకే కేసీఆర్‌నే మళ్లీ గెలిపిద్దాం.

– రాజన్నల లక్ష్మయ్య, రైతు, భవానీపేట.

### ధరణి తీసివేస్తే రికార్డుల్లో తప్పులొస్తాయి..



ధరణిని తీసేసి కొత్తగా ఏది తెచ్చినా భూ రికార్డులన్నీ తప్పుల తడకగా మారుతాయి. ఒకరి భూమి మరొకరికి మారే అవకాశం వస్తది. కాంగ్రెసోళ్లు పాత పద్ధతి అయిన పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని చూస్తుండ్రు. సీఎం కేసీఆర్ పుణ్యాన ధరణి పోర్టల్‌తో రికార్డుల్లో అవకత వకలు లేకుండా చేసిండు. ఇంత మంచి ధరణి ఉండా లంటే సీఎం కేసీఆర్ మళ్లీ గెలవాలి. కాంగ్రెసోళ్ల మాట లను విని మోసపోం. బీఆర్ఎస్‌కే మా మద్దతు ఉంటుంది.

– లాలూ నక్కెవార్, హసన్‌టాక్లీ